క్లుప్తంగా

అమ్మవారికి పట్టువస్త్రాల సమర్పణ



పట్టు వస్త్రాలతో ఊరేగింపుగా వస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

వి.కోట: మండలంలోని ఎస్.బండపల్లె పంచాయతీ దళితవాడలో విగ్రహ ప్రతిష్ఠాపన అర్ధ మండల పూజకు శుక్రవారం ఎమ్మెల్యే వెంకటేగౌడ హాజరయ్యారు. ఎంపీపీ యువరాజుతో కలిసి ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆయన మాట్లాడుతూ, అమ్మవారి దీవెనలు ప్రజలకు ఎల్లప్పుడూ ఉండి అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తమీమ్, మండల కన్వీనర్ బాలగురునాథ్, నాయకులు కృష్ణమూర్తి, మురళి, రమేష్, రఘుపతి, దొరస్వామి, మంజునాథ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

చిరుధాన్యాల సాగుతో ఆదాయం

శాంతిపురం: తక్కువ పెట్టుబడి, నామమాత్రపు నీటి తడులతో మంచి దిగుబడిని ఇచ్చే చిరుధాన్యాల సాగుతో రైతులు స్థిరమైన ఆదాయం పొందవచ్చని మండల వ్యవసాయాధికారి అప్పోజి చెప్పారు. శుక్రవారం ఆయన మొరసనపల్లె ప్రాంతంలో వర్షాధారంగా సాగవుతున్న కొర్ర, రాగి, వేరుశనగ పంటలను పరిశీలించారు. సకాలంలో వర్షాలు కురవని ప్రభావం వేరుశనగ పంట దిగుబడిపై అధికంగా ఉన్నప్పటికీ, కొర్ర పంట మాత్రం సాధారణ దిగుబడిని ఇస్తోందన్నారు. కొర్ర సాగుకు ఎకరాకు రూ.4 వేల ఖర్చు అయితే 4 క్వింటాళ్లకు తగ్గకుండా దిగుబడి వస్తుందన్నారు. క్వింటాలు రూ.8 వేల చొప్పున విక్రయించినా రూ.32 వేల ఆదాయం వస్తుందన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాకాల: మండల కేంద్రంలోని 132 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా పాకాల, పులిచెర్ల మండలాల్లో శనివారం ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని డీఈఈ నరేంద్ర తెలిపారు.

రాష్ట్ర స్థాయి ఖో-ఖో పోటీలకు ఇద్దరి ఎంపిక



దినేష్, కీర్తన

వి.కోట: రాష్ట్రస్థాయి ఖో-ఖో పోటీలకు మండలంలోని పాముగానిపల్లె ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయుడు రవీంద్రనాథరెడ్డి శుక్రవారం తెలిపారు. శ్రీకాళహస్తిలో నిర్వహించిన జిల్లా స్థాయి ఖో-ఖో పోటీల్లో తమ స్కూలుకు చెందిన దినేష్, కీర్తన (10వ తరగతి) ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని, వీరు కాకినాడలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. పీఈటీ సురేష్‌బాబు అభినందించారు.

రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు..



నరేంద్రరెడ్డి

సదుం: రాష్ట్రస్థాయి యోగా పోటీలకు విద్యార్థి స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి నరేందరెడ్డి అండర్-17 కేటగిరిలో ఎంపికయ్యాడని హెచ్‌ఎం సుబ్రమణ్యం శుక్రవారం తెలిపారు.

ఇంటి కల సాకారమాయె..!

- జగనన్న కాలనీలు, టిడ్కో గృహాలతో నెరవేరిన ఆశలు
- పండుగ వాతావరణంలో గృహాలకు ప్రారంభోత్సవం చేసిన మంత్రి పెద్దిరెడ్డి
- హర్షం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు



టిడ్కో గృహాలను ప్రారంభిస్తున్న మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కలెక్టర్ షన్మోహన్

పుంగనూరు: ×రాష్ట్రంలో పేద ప్రజల కల నెరవేరింది. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రాగానే 27 పట్టణాల్లో సుందరంగా 53,112 టిడ్కో గృహాలు నిర్మించాం..పేదలనూ ఓ ఇంటి వాళ్లను చేశాం..₹₹ అని హర్షధ్వానాల మధ్య మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ షన్మోహన్, ఎంపీ రెడ్డెప్ప, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులతో కలసి టిడ్కో గృహాలను ఆయన ప్రారంభించారు. మొక్కలు నాటారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో లబ్ధిదారులను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. పుంగనూరులో సుమారు రూ.10 లక్షల విలువ చేసే స్థలంలో రూ.6 లక్షలతో నిర్మించిన 1,536 గృహాలు ప్రజలకు అందజేశాం. మహిళల ఆనందాలకు అవదులు లేవ్.

పక్కా ఇల్లుతో ధీమా



ప్రభుత్వం జగనన్న కాలనీలు ఏర్పాటు చేయడంతో మా ఆశలు నెరవేరాయి. చెప్పలేనంత సంతోషంతో నేను, మా ఆయన, ఇద్దరు పిల్లలు ఉన్నాం. మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాకు ఇల్లు మంజూరు చేశారు. మంత్రి, కలెక్టర్, జిల్లా అధికారులు మా గృహ ప్రవేశాలకు రావడం జీవితంలో ఎప్పుడూ మరచిపోలేం. జగనన్నతో నాకు పక్కా ఇల్లు ఉందని ధీమాగా చెబుతున్నా.

–అమరావతి, లబ్ధిదారు, పుంగనూరు

రుణపడి ఉంటాం



మేము సొంత ఇల్లు కట్టుకోలేం అనుకున్నాం. ఇరవై ఏళ్లగా సంపాదించింది మా ఇంటి ఖర్చులకే సరిపోయింది. ఇప్పుడు టిడ్కోలో మాకో ఇల్లు ఇచ్చారు. మేము ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి రుణపడి ఉన్నాం. తిరిగి జగనన్నను ముఖ్యమంత్రిని చేస్తాం.

–రమ్య, లబ్ధిదారు, పుంగనూరు

జగనన్నతోనే మా అడ్రస్



సొంత ఇల్లులేని మాకు జగనన్న కాలనీలు, టిడ్కో గృహాలతో మాకు పక్కా అడ్రస్ సృష్టించిన ముఖ్యమంత్రి జగనన్నకు జీవితాంతం రుణపడి ఉంటాం. మేమంతా జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు అండగా ఉంటాం.

–దిల్‌నాద్ అంజూమ్, లబ్ధిదారు, పుంగనూరు

రూ.2.60కోట్లతో అభివృద్ధి పనులు



టి.వడ్డూరు, పెంగగుంటలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

- అర్హులకు ఇళ్ల ముంగిటకే సంక్షేమ పథకాల ఫలాలు
- టీడీపీ పాలనకు ప్రస్తుత వైఎస్సార్ సీపీ పాలనకు తేడా గమనించండి
- ఎమ్మెల్యే వెంకటేగౌడ

పలమనేరు: గత తెలుగుదేశం పార్టీ పాలనకు, ప్రస్తుతం వైఎస్సార్ సీపీ పాలనలో ఉన్న తేడాను ప్రజలు గుర్తెరగాలని, ఎవరు మంచి చేశారో గ్రహించాలని పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ విజ్ఞప్తి చేశారు. మండలంలోని ఐదు పంచాయతీల్లో రూ.2.60 కోట్లతో చేసిన అభివృద్ధి పనులను శుక్రవారం ఆయన ప్రజాప్రతినిధులు, అధికారులతో కలసి ప్రారంభించారు. పెంగరగుంట సచివాలయం వద్ద ఆయన మాట్లాడారు. కులమతాలు, పార్టీలకతీతంగా అర్హులందరికీ తమ ప్రభుత్వ పాలనలో సంక్షేమ పథకాలు ఇళ్ల ముంగిటే అందిస్తున్నామన్నారు. గత టీడీపీ పాలనలో ఇలా ఏరోజూ ఇచ్చిన దాఖలాలు లేవని, పైగా జన్మభూమి కమిటీల పేరిట నాయకులు, కార్యకర్తల జేబుల్లోకి పథకాలు వెళ్లాయని ఆరోపించారు. అంతేకాకుండా ఎమ్మెల్యేగా గెలిచిన వారు ఒక్కసారి కూడా ఇళ్లకుగానీ, గ్రామాలకు గానీ వచ్చిన పాపానపోలేదని, సమస్యలను గాలికొదిలేశారని విమర్శించారు. తాము నిరంతరం ప్రజల నడుమే ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. తమ ప్రభుత్వం చేసిన మంచినీ, అభివృద్ధినీ, సంక్షేమాన్ని ఆశీర్వదించి, వచ్చే ఎన్నికల్లోనూ పట్టం కట్టాలని కోరారు.

మండలంలో పలు ప్రారంభోత్సవాలు

టి.వడ్డూరులో ఆర్‌బీకే, వైఎస్సార్ ఆరోగ్య కేంద్రం, పెంగరగుంటలో గడప గడపకు నిధులతో నిర్మించిన డ్రైన్లు, నాడు-నేడు ద్వారా నిర్మించిన స్కూలు భవనాలు, సముద్రపల్లెలో ఆర్‌బీకే, వైఎస్సార్ హెల్త్ క్లినిక్, సముద్రపల్లె నుంచి ఎం.కోటూరు రోడ్డు వరకూ వేసిన సీసీ రోడ్డు, కరిడిమొడుగు, జరావారిపల్లెలో నాడు-నేడు బడులు, గడప గడపకు నిధులు వెచ్చించి చేసిన పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎంపీపీ రోజా, జెడ్పీటీసీ సభ్యురాలు మల్లిక, వైస్ ఎంపీపీ గజేంద్ర, సర్పంచుల సంఘ అధ్యక్షులు విశ్వనాథ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ హేమంత్‌కుమార్‌రెడ్డి, పార్టీ కన్వీనర్ బాలాజీనాయుడు, సచివాలయాల కన్వీనర్ తిరుమల, ఎంపీటీసీ వినాయక, సర్పంచులు మునస్వామి, నక్షత్ర, హంసవేణి, వనితకళ, నాయకులు మాధవరెడ్డి, గోవిందురెడ్డి, వస్రాయగౌడ, శంకరప్ప, మాజీ సర్పంచ్ కుప్పయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

పెద్దపంజాణి: మండలంలో ఎమ్మెల్యే వెంకటేగౌడ శనివారం పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఉదయం 7.30 గంటలకు శంకర్రాయలపేట, 8 గంటలకు శివాడి, 8.30 గంటలకు ముదరంపల్లె, 9 గంటలకు బొమ్మరాజుపల్లె, 9.30 గంటలకు కురప్పల్లె, 10 గంటలకు చామనేరు, 10.30 గంటలకు అప్పినపల్లె, 11 గంటలకు పెద్దవెలగటూరు, 11.30 గంటలకు రాజుపల్లె, 12 గంటలకు కత్తార్లపల్లె, 12.30 గంటలకు కరసనపల్లె, 1 గంటకు ముత్తుకూరు, 1.30 గంటలకు శ్రీరామాపురం, 2 గంటలకు పెద్దారికుంట, 2.30 గంటలకు తొలిసెమ్మగుడి, 3 గంటలకు భద్రాచలం, 3.30కు నగిరేపల్లె, 4 గంటలకు కొళత్తూరు, 4.30 నాగిరెడ్డిపల్లె, 5 గంటలకు గొదమాకులపల్లె, 5.30 రాయలపేట, 6 గంటలకు పెద్దకాప్పల్లె లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రారంభించనున్నట్లు తెలియజేసింది.

అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు చాటి చెబుదాం



మాట్లాడుతున్న ఎంపీపీ యువరాజు, నాయకులు



హాజరైన ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు

వి.కోట: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి, అర్హులందరికీ అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు చాటిచెప్పాలని ఎంపీపీ యువరాజు పిలుపునిచ్చారు. మండలంలో త్వరలో నిర్వహించనున్న ×ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు రావాలంటే?₹ కార్యక్రమాన్ని విజయవంతం చేసే విషయమై శుక్రవారం మండలంలోని ఏకే ఫంక్షన్ హాల్‌లో సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, గృహసారథులు, వైఎస్సార్ సీపీ ముఖ్య నేతలు, కార్యకర్తలకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జెడ్పీ చైర్మన్, ఎంఎల్‌ఏ ఆదేశాలతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని, గత ప్రభుత్వ పాలనలో ప్రజలను ఎంతగా దోచుకుతిన్నారో, ప్రస్తుత ప్రభుత్వ పాలనలో ఒక్కొక్క కుటుంబానికి చేకూరిన లబ్ధిని ప్రజలకు తెలియజేయాలన్నారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శులు పీఎస్ నాగరాజు, ఎస్‌ఏ గౌస్, పార్టీ మండల కన్వీనర్ బాలగురునాథ్, వైస్ ఎంపీపీలు లక్ష్మణ్‌రెడ్డి, తమీమ్‌ఖాన్, మండల సచివాలయ కన్వీనర్ కిషోర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ శ్రీరాములరెడ్డి, బీసీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు భూపతి, బాబు, నాయకులు ప్రతాప్‌రెడ్డి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

బోయకొండ ఆలయ చైర్మన్‌కు సన్మానం

పలమనేరు: ఇటీవల బోయకొండ గంగమ్మ ఆలయ చైర్మన్‌గా నియమితులైన నాగరాజరెడ్డిని నియోజక వర్గ వైఎస్సార్‌సీపీ నేతలు పట్టణ సమీపంలోని బైపాస్‌రోడ్డులో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఏఎంసీ చైర్మన్ హేమంత్‌కుమార్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి బైరెడ్డిపల్లి క్రిష్ణమూర్తి, నాయకులు మండీ సుధా, చెంగారెడ్డి, రాజేష్, కొండారెడ్డి, రవి, బాగారెడ్డి హేమంత్ పాల్గొన్నారు.

తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న టీచర్

సదుం: విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడానికి తల్లిదండ్రులు కూడా వారిని ప్రోత్సహించాలని హెచ్‌ఎం సుబ్రమణ్యం అన్నారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఇటీవల నిర్వహించిన ఎఫ్‌ఏ-2లో విద్యార్థుల ఫలితాలను వారికి తెలియజేశారు. ఇళ్ల వద్ద విద్యార్థులు ఇతర వ్యాపకాలతో సమయం వృథా చేయకుండా చదువుపై దృష్టి సారించేలా చూడాలని కోరారు.

విద్యార్థుల ఇళ్లకే విద్యాశాఖ స్టేట్ ప్రిన్సిపల్!

- విద్యార్థుల చదువులు, టీచర్ల బోధనపై ఆరా
- పాఠాలు చెప్పని ఉపాధ్యాయులపై చర్యలకు ఆదేశం



పాఠాలు బోధించని టీచర్లపై చర్యలు తీసుకోవాలని డీఈఓను ఆదేశిస్తున్న ప్రవీణ్‌ప్రకాష్

గంగవరం: రాష్ట్ర పాఠశాలల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్, జిల్లా విద్యాశాఖాధికారి విజయేంద్రరావుతో కలిసి శుక్రవారం రాత్రి మండలంలో ఆకస్మికంగా పర్యటించారు. కీలపట్ల జెడ్పీ హైస్కూల్‌లో చదువుతున్న విద్యార్థుల ఇళ్లకు వెళ్లి వారి చదువులపై ఆరా తీశారు. స్కూల్‌లో టీచర్ల విద్యాబోధన ఎలా ఉంది? అర్థమయ్యేలా చెబుతున్నారా? ఎన్ని పాఠాలు పూర్తి చేశారు? అని ప్రశ్నించారు. జగనన్న విద్యాకానుక కిట్‌లోని పాఠ్యపుస్తకాలు, విద్యార్థి వద్ద అన్ని సబ్జెక్టులకు సంబంధించిన పుస్తకాలు ఉన్నాయా, లేదా? అని పరిశీలించారు. ఆయన తన పరిశీలనలో గుర్తించిన కొన్నింటిపై అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటివరకూ పూర్తి చేయాల్సిన పాఠాలు చెప్పకుండా పెండింగ్‌లో ఉంచిన టీచర్లపై చర్యలు తీసుకోవాలని, అలాగే దీనిపై తనకు నివేదిక పంపాలని డీఈఓను ఆదేశించారు. ఒక సందర్భంలో ×నాకే సలహాలు ఇస్తావా..? రిపోర్టు ఇంతవరకూ పంపావా నువ్వు? అంటూ ఎంఈఓ వేణుగోపాల్‌రెడ్డిపై ఓ రేంజ్‌లో సీరియస్ అయ్యారు.

ప్రతి వర్షపు నీటి బొట్టునూ ఆదా చేద్దాం

- డ్వామా పీడీ గంగాభవాని



సామాజిక తనిఖీ సమావేశంలో మాట్లాడుతున్న డ్వామా పీడీ గంగాభవాని

చౌడేపల్లె: కురిసే ప్రతి వర్షపునీటి బొట్టునూ ఆదా చేద్దామని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు అధికారి గంగాభవాని అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రామమూర్తి అధ్యక్షతన 16వ విడత సామాజిక తనిఖీ బహిరంగ సభ నిర్వహించారు. పీడీ మాట్లాడుతూ, 2022 ఏప్రిల్ 1నుంచి 2023 మార్చి31వ రకు మండలంలో 1,941 పనులకు గానూ మొత్తం రూ.10 కోట్లు ఖర్చుచేశారన్నారు. పంట సంజీవని, ఫీడర్ కాలువలు, ఫీల్డ్ కాలువల ఏర్పాటుతో పాటు కొత్తగా ఊటకుంటల నిర్మాణానికి పూనుకోవాలని ఆదేశించారు. ప్రాధాన్యత క్రమంలో ఏయే పనులు చేయాలో వివరించారు. ప్రతి పంచాయతీలో కనీసం వందమంది కూలీలు పనులు చేసే దిశగా సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. సామాజిక తనిఖీ బృందం వివిధ శాఖలు చేసిన పనులను రెండు వారాల పాటు తనిఖీ చేసిందన్నారు. రికార్డులు సక్రమంగా నిర్వహించకపోవడం, విధుల్లో అలసత్వం వహించిన సిబ్బందికి జరిమానా విధించారు. కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి నాగలక్ష్మి, ఎంపీడీఓ సుధాకర్, ఏపీడీలు నీలిమ, శ్రీనివాసులు, ఎస్‌ఆర్‌పీ జెఎస్ రాజు, ఏపీఓలు శ్రీనివాస్ యాదవ్, శివశంకర్, డీఆర్‌పీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

● నివాళి



పరామర్శిస్తున్న తంబళ్లపల్లె ఎమ్మెల్యే

సదుం: స్థానిక ప్రముఖ వ్యాపారవేత్త వెంకటరామిరెడ్డి(85) కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఆయన మృతదేహానికి తంబళ్లపల్లె ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే ప్రతి సమస్యకూ పరిష్కారం

- జేసీ శ్రీనివాసులు అధికారులకు ఆదేశం



మాట్లాడుతున్న జేసీ శ్రీనివాసులు

గుడుపల్లె: అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే ప్రతి సమస్యనూ పరిష్కరించవచ్చని జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం స్థానిక శ్రీ రాళ్లగంగమాంబ ఆలయ ఆవరణలో 'జగనన్నకు చెబుదాం' నిర్వహించారు. పలువురు రైతులు ఆయనకు సమస్యలపై అర్జీలు ఇచ్చారు. ఎక్కువగా భూములు తగాదాలపై అర్జీలు వచ్చాయి. వీటిపై జేసీ పైవిధంగా అధికారులకు మార్గదర్శనం చేశారు. ప్రజాసేవే లక్ష్యంగా గ్రామ స్థాయిలో పనిచేయాలన్నారు. ప్రతి అర్జీదారు వద్దకు వెళ్లి, 15 రోజుల్లో సమస్యలను పరిష్కరించాలన్నారు. మ్యుటేషన్ అర్జీలను సమయానికి పూర్తి చేయాలన్నారు. రైతులు అనుభవిస్తున్న అసైన్‌మెంట్ భూముల వివరాలు కలెక్టర్ కార్యాలయానికి పంపి తే పరిష్కరిస్తామన్నారు. జిల్లా అధికారులు మురళి, జేడి ప్రభాకర్ డీఎస్‌ఓ శంకర్, రబ్బానీబాషా, డీపీఓ లక్ష్మి, ఈడీ నరసింహులు, ఓంకారం, ఎంపీపీ వరలక్ష్మి, జెడ్పీటీసీ క్రిష్ణమూర్తి, మండల కన్వీనర్ రామక్రిష్ణ, ఎంపీడీఓ తాజ్‌మస్రూర్, తహసీల్దార్ గుర్రప్ప, సర్పంచ్ రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ధరణి డిపాజిట్ పథకం సద్వినియోగం చేసుకోండి

బైరెడ్డిపల్లె: చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రవేశ పెట్టిన ధరణి డిపాజిట్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆ బ్యాంకు స్థానిక శాఖ మేనేజర్ సుబ్రమణ్యం కోరారు. ఈనెల 30వ తేదీ వరకు డిపాజిట్లు స్వీకరిస్తామని, డిపాజిట్లపై 8 శాతం వడ్డీ, అదే సీనియర్ సిటిజన్లకు అయితే 8.5 శాతం చెల్లిస్తామన్నారు. జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో పొదుపు చేస్తే వాణిజ్య బ్యాంకుల కంటే అదనపు వడ్డీ పొందవచ్చన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష'కు స్పందన







పుంగనూరు: చంద్రమాకులపల్లెలో రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ సల్మా, సదుం: కళ్లద్దాలు పంపిణీ చేస్తున్న డాక్టర్లు బైరెడ్డిపల్లె: మూలతిమ్మేపల్లెలో..



గుడుపల్లె: సంగనపల్లెలో..

పుంగనూరు: పేద ప్రజల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తోందని మెడికలాఫీసర్ డాక్టర్ సల్మా తెలిపారు. మండలంలోని చంద్రమాకులపల్లెలో శుక్రవారం నిర్వహించిన వైద్యశిబిరంలో సల్మాతోపాటు వైద్యులు మాధురి, దినేష్‌ప్రియ, శేషాద్రిరెడ్డి, సృజన, తేజశ్విని, కిరణ్మయి, సిబ్బంది మొత్తం 394 మందికి వైద్య పరీక్షలు చేశారు. వీరిలో మధుమేహం, రక్తపోటుతో 43మంది బాధపడుతున్నట్లు గుర్తించారు. చిన్నపిల్లలు 10 మందికి, కంటి జబ్బులు కలిగిన 7 మందిని గుర్తించారు. కొందరిని వైఎస్సార్ ఆరోగ్యశ్రీకి రెఫర్ చేశారు.

నెల్లిమందలో 260 మందికి వైద్య పరీక్షలు

సోమల: మండలంలోని నెల్లిమంద సచివాలయ పరిధిలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో వైద్యాధికారులు అన్నపూర్ణ, నీలిమ, మహేష్, శివప్రతాప్ 260 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు.15 మందిని ఆరోగ్యశ్రీ కింద రెఫర్ చేసినట్లు తెలిపారు.తొలుత ఈ శిబిరాన్ని సర్పంచ్ చంద్రకళ ,వైస్ ఎంపీపీ సయ్యద్‌బాషా, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత వెంకటరమణ ప్రారంభించి మాట్లాడారు. మండల వైఎస్సార్ సీపీ ఉపాధ్యక్షుడు నాగభూషణం రెడ్డి, పార్టీ యూత్ నేతలు పాలేటి, సోమశేఖర్, ఎంఈఓ శివరత్నమ్మ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ హరిత, ఎంఎల్‌హెచ్‌పీ సింధు, ఆర్‌ఐ సుబుక్తుల్లా, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ సుధాకర్, పంచాయతీ కార్యదర్శి రమణ పాల్గొన్నారు.

పొట్టింవారిపల్లెలో 335 మందికి..

సదుం: మండలంలోని పొట్టింవారిపల్లెలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో 335 మందికి వైద్య పరీక్షలు చేసినట్లు డాక్టర్ గిరీష తెలిపారు.



పెద్దపంజాణి : రోగులను పరీక్షిస్తున్న వైద్యాధికారి మురళీకృష్ణ.

వీరిలో ఏడుగురిని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులకు రెఫర్ చేశారు. ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు, కళ్లద్దాలు పంపిణీ చేశారు. డాక్టర్లు చరణ్, సుచిత, స్నిగ్ధ, గ్రీష్మబిందు, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప, సర్పంచులు నర్మద, వరలక్ష్మి, జేసీఎస్ మండల కన్వీనర్ ప్రకాష్‌రెడ్డి, నాయకులు నారాయణరెడ్డి, సాకేతరెడ్డి, మోహన్‌రెడ్డి, రఘునాథరెడ్డి పాల్గొన్నారు.

పలమనేరు నియోజకవర్గం

కీలపట్లలో 323 మందికి..

గంగవరం: మండలంలో కీలపట్ల జెడ్పీ హైస్కూల్‌లో శుక్రవారం నిర్వహించిన వైద్య శిబిరంలోమొత్తం 323 మందికి వైద్యపరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు అందజేశారు. వైద్యాధికారులు మల్లికార్జున్‌రెడ్డి, శ్రీనివాసులు, ఎంపీడీఓ మధుసూదన్‌రెడ్డి, నాయకులు రఘునాథరెడ్డి, చంద్రబాబు, సచివాలయ ఉద్యోగులు, ఆరోగ్య సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

పెద్దవెలగటూరులో 233 మందికి..

పెద్దపంజాణి: మండలంలోని పెద్దవెలగటూరు ఉన్నత పాఠశాలలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించి 233 మందికి వైద్యాధికారులు కావ్యమిట్టా, సక్లైన్, మురళీకృష్ణ, నందిని వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ముగ్గురిని మెరుగైన వైద్యం కోసం ఆరోగ్యశ్రీకి రెఫర్ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రజలకు అవగాహన నిమిత్తం ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను ప్రజాప్రతినిధులు, అధికారులు పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రశేఖర్, ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ ఓబుల్ రెడ్డి, ఎంపీడీఓ అబ్దుల్ రహీం, పీఎస్ శ్రీనివాసులు, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ బాగారెడ్డి, జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, పార్టీ నాయకులు రాజారెడ్డి, శంకర్ రెడ్డి, ఎంఆర్సీ సుధాకర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మూలతిమ్మేపల్లెలో 253 మందికి..

బైరెడ్డిపల్లె: మండలంలోని ధర్మపురి సచివాలయ పరిధిలోని మూలతిమ్మేపల్లెలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో 253 మంది రోగులను పరీక్షించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప, జెడ్పీటీసీ ఆర్.కేశవులు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. సర్పంచ్ బాలక్రిష్ణగౌడు, ఎంపీటీసీ నాగరాజు, ఎంపీడీఓ రాజేంద్రబాలాజి, వైద్యాధికారులు విజయ్‌చంద్ర, అరుణ్‌కుమార్, చాందినీచౌదరి, పద్మావతి, జైకుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కుప్పం నియోజకవర్గం

సంగనపల్లెలో 278మందికి..

గుడుపల్లె: మండలంలోని సంగనపల్లెలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో పీహెచ్‌సీ వైద్యులు యశ్వత్‌రెడ్డి, డిల్‌ఫిన్ తమ సిబ్బందితో కలిసి 278 మందికి వైద్య పరీక్షలు చేశారు. మందులు పంపిణీ చేశారు. కంటి చూపు తక్కుగా ఉన్నవారికి కళ్లద్దాలు అందజేశారు. అలాగే హెల్త్‌కు సంబంధించి ఇన్సూరెన్స్ కార్డులు ఇచ్చారు. అంగన్‌వాడీ కార్యకర్తలు తాము ఏర్పాటు చేసిన స్టాల్స్‌లో పౌష్టికాహారం గురించి అవగాహన కల్పించారు. తొలుత శిబిరాన్ని జెడ్పీటీసీ సభ్యుడు క్రిష్ణమూర్తి ప్రారంభించి మాట్లాడారు. సర్పంచ్ అమరనాథ్, యూత్ రవి, ఎంపీటీసీ వెంకటమ్మ, అధికారులు పాల్గొన్నారు.

పెద్దపంజాణిని వదలని ఏనుగులు

పెద్దపంజాణి: మండలంలో మరోసారి ఏనుగుల గుంపు పంటలకు నష్టం కలగజేశాయి. గురువారం రాత్రి కీలపట్ల ఫారెస్టు బీటు నుంచి వచ్చిన ఏనుగులు పెద్దకాప్పల్లెకు చెందిన సుభాషణ రెడ్డి, శంకర్ రెడ్డి, నారాయణ రెడ్డి, పెనుగొలకలకు చెందిన రమేష్, చిన్నరెడ్డెప్ప తదితరుల వరి పంటను తొక్కి నాశనం చేశాయి. సుమారు రూ.60 వేలు నష్టం వాటిల్లినట్లు బాధిత రైతులు తెలిపారు.రాయలపేట, చారాల ఫారెస్టు బీట్ ఆఫీసర్లు రవికుమార్, దొరస్వామి దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. వివరాలను ఉన్నతాధికారులకు పంపి నష్టపరిహారం మంజూరుకు చర్యలు తీసుకుంటామన్నారు.